


ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతికి పసుపు, కుంకుమ, పూలు రవిక, 51 రూపాయలు అందజేస్తున్న సుమలత

# కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డయ్

- మీ ఆశీర్వాదమే ములుగు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు
- గ్రామాలు, పల్లెలు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ప్రతి పక్షాలు చెప్పడమే కానీ చేసేదేమీ లేదు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జననేత సీఎం కేసీఆర్
- ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి

వెంకటాపూర్, నవంబర్ 1 : కాంగ్రెస్ కుట్రలకు రోజులు దగ్గర పడ్డాయని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట, ఎల్లారెడ్డిపల్లి, గంపోనిపల్లి, బూర్గుపేట, పట్వారిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఆచరణకు సాధ్యం కాని మాటలు చెప్పడమే కానీ, చేసేదేమీలేదన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే అభివృద్ధికి పునాదులని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. స్వరాష్ట్రంలో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని సీసీ రోడ్లతో పాటు, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీలకు రూ.లక్ష లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ములుగును జిల్లాగా, మల్లంపల్లిని మండలంగా, ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారన్నారు. గంపోనిపల్లి గ్రామంలో 50 కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా నాగజ్యోతి, మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గై రుద్రమదేవి, జిల్లా సీనియర్ నాయకుడు మల్క రమేశ్, సర్పంచులు మందల సుచరితా శ్రీధర్ రెడ్డి, మేడబోయిన అశోక్, జోలి రజిత, శ్రీనివాస్, గట్టు కుమారస్వామి, మేకల మహేందర్, డీసీసీబీ డైరెక్టర్ మాడ్గుల రమేశ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపు, కుంకుమ, పూలు రవిక, రూ.51 అందజేత

మండలంలోని అందుగలమేది గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జంబుల సుమలత నాగజ్యోతికి పసుపు, కుంకుమ, పూలు రవిక, రూ.51 ఖర్చులకు ఇచ్చి మా ఇంటి ఆడబిడ్డవు భారీ మెజార్టీతో గెలువాలని ఆశీర్వదించి, సంతోషం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ పేదల సంక్షేమ పార్టీ

- ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది
- అభివృద్ధిని చూసే పార్టీలో భారీగా చేరికలు
- ఎమ్మెల్యే, భూపాలపల్లి అభ్యర్థి గండ్ర



బీఆర్ఎస్‌లో చేరిన టేకుమట్ల మండల కాంగ్రెస్ యూత్ నాయకులతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 1 : బీఆర్ఎస్ పేదల సంక్షేమ పార్టీని ఎమ్మెల్యే, భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. టేకుమట్ల మండలం రామకృష్ణపూర్ (టీ) గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ యూత్ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీలో కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అనంతరం కాంగ్రెస్ నుంచి చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో నాయకులకు కనీసం విలువ ఇవ్వడంలేదని, భూపాలపల్లి నియోజకవర్గంలో మరో పదిసార్లు ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేసినా గెలువరన్నారు. బీఆర్ఎస్ పార్టీనే టేకుమట్లను మండలం చేసిందని, ఎమ్మెల్యే గండ్రనే మండలాన్ని అన్నివిదాల అభివృద్ధి చేశారన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్రను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నూనెటి కుమార్, జిల్లా నాయకులు మామిడి తిరుపతి, నిమ్మల స్వామి, అక్రమ్, బీఆర్ఎస్‌లో చేరినవారిలో పోలవేణి ఓంకార్, వరికెల వివేకానంద, పెసరు మహేశ్, రాజేశ్, అభినయ్, అభిలాశ్, వంశీ, మల్లికార్జున్, శ్రావణ్, సాయికృష్ణ, కార్తీక్, గణేశ్, ఠాగూర్, రాజు యాదవ్ ఉన్నారు.



ములుగురూరల్: బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- ములుగు మండలంలో 100మంది బీఆర్ఎస్‌లో చేరిక

ములుగురూరల్, అక్టోబర్ 1 : ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ములుగు మండలం పందికుంట, మల్లంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల నుంచి సుమారు 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోచంపల్లి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు బాసటగా నిలిచాయన్నారు. గతంలో ఏళ్ల తరబడి పాలించిన ప్రభుత్వాలకు సాధ్యం కాని అభివృద్ధిని గడిచిన 10 ఏండ్ల పాలనలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ గెలువడం ఖాయమని, ములుగులో సైతం నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలువనున్నదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ములుగు గడ్డపై ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. గులాబీ దళం అంతా ఏకతాటిపైకి వచ్చి నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, ఊర విష్ణువర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, కొమురారెడ్డి, కుర్రి వేణు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- సొంత గూటికి చేరిన వెంకటాపూర్ ఎంపీపీ
- ఆ పార్టీలో ఇమడలేక 4రోజుల్లోనే బీఆర్ఎస్‌లోకి..
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన పోచంపల్లి

ములుగు, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్‌కు చెందిన వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్యగౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కూరేళ్ల రామాచారి, రామాంజాపూర్ వార్డు సభ్యులు అనిల్ టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్కకు షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరి నాలుగు రోజులు గడువక ముందే తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారికి ములుగులో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వెంటే ఉంటారని అన్నారు. అలాగే ములుగు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్సీ పోచంపల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, వెల్తుర్లపల్లి సర్పంచ్ బొజ్జ జగన్‌మోహన్‌రావు, నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, కొండి రవీందర్, వెల్పూరి సత్యనారాయణరావు, బైకాని ఓదేలు, కాసీం, తైరెడ్డి మహేందర్‌రెడ్డి, బైకాని సాగర్, గరిగె రఘు, దూడబోయిన శ్రీనివాస్, వెంకటాపూర్ మండల సీనియర్ నాయకులు అబ్బ గోపాల్‌రెడ్డి, చంటి భద్రయ్య, మందల శ్రీధర్‌రెడ్డి, బొచ్చు సమ్మయ్య, వలీబాబా, కర్ర రవీందర్ పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా శ్రమించాలి..

- ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలి
- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మంథని, నవంబర్ 1: మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శ్రమించాలని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని రాజగృహాలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మంథని మండలం లక్కెపూర్ గ్రామానికి చెందిన దువ్వాసి రవీందర్, గుంజపడుగుకు చెందిన యువకులు, మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పట్టి రాజక్క, సమ్మయ్య, అక్కినేని లక్ష్మయ్య, నాగయ్య, విజ్జగిరి శ్రీనివాస్, లక్ష్మణ్‌తో పాటు మరో 100 మంది పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు, మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు, గ్రామ పెద్దలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పుట్ట మధూకర్, మంథని ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులు కొత్తగా వచ్చిన వారిని సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తాను చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలను గడ గడపకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలన్నారు. ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంగా పేరున్న మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత పుట్ట మధూకర్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు పుట్ట మధూకర్ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు.



మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామస్తులకు కండువా కప్పుతున్న పుట్ట మధూకర్, ఈద శంకర్‌రెడ్డి

### మధూకర్ గెలుపే లక్ష్యం..

మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హర్, కాటారం, మహదేవపూర్, పల్మెల, మహాముత్తారం మండలాల్లో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీతో పాటు గ్రామస్తులు, మహిళలు, యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతూ తమ మద్దతును ప్రకటిస్తున్నారు. ప్రతి రోజు వందల సంఖ్యలో పార్టీలో చేరుతూ రోజురోజుకూ బీఆర్ఎస్ బలాన్ని నియోజకవర్గంలో మరింత పెంచుతున్నారు. తాజాగా మంథనిలోని రాజగృహాలో మల్హర్, మహాముత్తారం మండలాలకు చెందిన ప్రజలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్న పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.